ప్రభాత
www.suryaa.news
# సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 3 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 29


## కారుకు సీఎన్‌జీ కిట్ విడుదల చేసిన నిసాన్

భారతదేశంలోని మెజార్టీ ప్రజలకు కారు అనేది ఓ ఎమోషన్. ఈ దేశంలో కారులో ప్రయాణించడాన్ని ఓ హోదా కింద ఫీలయ్యే వారు చాలా మంది ఉంటారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు కారు ప్రయాణాన్ని ఇష్టపడినా కారు నిర్వహణ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ నిస్సాన్ తన మ్యాగనైట్ వెర్షన్‌కు తాజాగా సీఎన్‌జీ కిట్‌ను విడుదల చేసింది. భారతదేశంలో మాగ్నైట్ కోసం నిస్సాన్ సీఎన్‌జీ రెట్రోఫిట్ ఎంపికను ప్రవేశపెట్టింది. ప్రభుత్వం ఆమోదించిన సీఎన్‌జీ కిట్‌ను మోటోజెన్ అందిస్తుంది. ఈ కిట్‌ను ఫిట్మెంట్ స్టేషన్లలో మాత్రమే ఇన్స్టాల్ చేయవచ్చు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# అన్ని వ్యవస్థలనూ చక్కదిద్దుతున్నాం



- 2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ 1గా తెలంగాణ: సీఎం రేవంత్
- పదేళ్లలో ట్రిలియన్ ఎకానమీ.. 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ: రేవంత్
- ఆ దిశగా ప్రణాళికలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన
- ప్రజా ఆలోచనలే ఆచరణగా ప్రజా ప్రభుత్వం ముందుకు..
- పదేళ్లలో నాశనమైన వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం
- అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- సన్న బియ్యం ఓ ట్రెండ్ సెట్టర్.. పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రం.. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి ప్రసంగం
- పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఎం
- ముఖ్యఅతిథిగా హాజరైన జపాన్ కితాక్యూషు నగర మేయర్ టకేచి

సూర్య హైదరాబాద్

స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణ అగ్రభాగాన నిలువనుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్–2047 నినాదంతో పదేళ్లలో రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్ది, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశంలోనే - మిగతా2లో



## బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పార్టీలు

- ఒట్టేసి చెబుతున్నా రాష్ట్ర అభివృద్ధి బాధ్యత మాదే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- అన్ని పార్టీలకన్నా ముందుగా బీజేపీ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నదు
- జేఏసీలో చేరిన ఏకైక జాతీయ పార్టీ బీజేపీయే


సూర్య హైదరాబాద్

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ దోపిడీ, అవినీతి పార్టీలే అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ చెప్పిన బంగారు తెలంగాణ సాధించలేదని, ఆయన కుటుంబం మాత్రం బంగారమైందని ధ్వజమెత్తారు. - మిగతా2లో



## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలకపాత్ర

- భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి
- ఈ సదస్సులో చర్చించిన అంశాలు ప్రపంచ వైమానిక రంగంలో కొత్త దిశకు మార్గం సుగమం కావాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



## సైనిక శిబిరంపై మృత్యుచరియ!

- సిక్కింలో ముగ్గురి దుర్మరణం
- మరో ఆరుగురు గల్లంతు
- ఈశాన్యాన్ని కుదిపేస్తున్న వర్షాలు
- కొండచరియలు విరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు

## ఆకాశంలోనే విమానాన్ని ఢీకొన్న పక్షి

రాంచీలో అత్యవసర ల్యాండింగ్

## తెలంగాణ... భిన్న సంస్కృతుల మేళవింపు



- రాష్ట్రం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటండి
- మిస్ వరల్డ్ సన్మాన కార్యక్రమంలో గవర్నర్
- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు

సూర్య హైదరాబాద్

"భారత్ సమాఖ్య దేశమే కాదు... భిన్న సంస్కృతుల కలయిక కూడా. తెలంగాణ మరింత ప్రత్యేకం. దేశంలోని అన్నివర్గాల ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. ఈ రాష్ట్రం గొప్పతనాన్ని మీరంతా ప్రపంచానికి చాటిచెప్పాలి" అని మిస్ వరల్డ్ విజేతకు, రన్నరప్‌లకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. మిస్ వరల్డ్ పోటీల్లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన వారికి రాజ్‌భవన్‌లోని దర్బార్‌హాలులో సోమవారం రాత్రి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సుధాదేవ్ వర్మ దంపతులు తేనేటి విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సీఎస్ కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, గవర్నర్ కార్యదర్శి దానకిశోర్ సహా పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి, సినీ దర్శకుడు సుకుమార్, తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ దిల్ రాజు, యశోదా హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు - మిగతా2లో

## యువతకు నైపుణ్యకల్పనే లక్ష్యం




- మూసీనది పునరుజ్జీవానికి ప్రాధాన్యం
- కితాక్యూషూ బృందంతో ఒప్పందం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి
- కాలుష్య రహిత పట్టణాల ఆవిష్కరణకు ఇది పునాది అని వ్యాఖ్య

సూర్య హైదరాబాద్

తెలంగాణ యువతకు నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యమిచ్చామని వివరించారు. జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ ప్రతినిధి బృందం సభ్యులతో సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి బృందం సభ్యులు భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రం.. కితాక్యూషూ నగరాల మధ్య పలు అంశాలకు సంబంధించి పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జపాన్ ప్రజలు - మిగతా2లో



## నేడు, రేపు తేలికపాటి వర్షాలు

సూర్య హైదరాబాద్

తెలంగాణలో మంగళ, బుధవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30–40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీస్తాయని పేర్కొంది. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడేం జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉందని వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది

## భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు

- మహిళలకు వడ్డీలేని రుణాలిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా
- సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్లను అడ్డుకుంటాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు
- తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



సూర్య హైదరాబాద్

"భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు. ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోకి వస్తుంది. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయమని కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు" అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టంచేశారు. మహిళలకు రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు - మిగతా2లో

## బెట్టింగ్ యాప్ కేసుల్లో తర్జనభర్జన

- విదేశాల నుంచి సమాచారం రాబట్టడంలో సిట్‌కు సవాళ్లు
- కేంద్రం సహకారం అవసరమంటున్న దర్యాప్తు అధికారులు
- దర్యాప్తు క్రమంలో ఎదురయ్యే సమస్యల్ని పరిష్కరించే విషయంలో ప్రామాణిక కార్యాచరణ



# అన్ని వ్యవస్థలనూ చక్కదిద్దుతున్నాం..

-మొదటిపేజీ తరువాయి

గాక ప్రపంచంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే ప్రయత్నంలో ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జపాన్‌లోని కితాక్యూషా నగర మేయర్ కజుహిసా టకేచి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సీఎం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

'రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కట్టు బానిసత్వాన్ని తెలంగాణ సమాజం సహించదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. మేము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆ వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నాం. ప్రజా ఆలోచనలే ఆచరణగా ముందుకు సాగుతున్నాం.

నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, హెచ్‌ఆర్సీ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం.

**ఇందిరా మహిళా శక్తి మిషన్**

మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యతను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. బస్సులకు మహిళలను యజమానులుగా మార్చే కా ర్యక్రమాలను చేపట్టాం. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే 150 బస్సులను అందజేశాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత వి ద్యుత్, ఇందిరమ్మ ఇళ్లలాంటి పథకాలు అమలు చేస్తున్నాం.

**రైతన్న సంక్షేమానికి పెద్దపీట**

రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. కేవలం 8 నెలల్లో 25,35,964 మందికి రూ.20,617 కోట్లు మాఫీ చేశాం. వారికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12 వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి%-%2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం.

**యువతే మన భవిష్యత్తు..**

యువతే మన భవిష్యత్తు అనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 60 వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10 వేల మందికి పైగా టీచర్లను నియమించాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. అన్నివర్గాల విద్యార్థులు ఒకేదగ్గర ఉండేందుకు వీలుగా తొలిదశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం.

**కులగణనతో దేశానికి ఆదర్శంగా..**

కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. ఎస్సీ ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం.

**నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు**

ఇళ్లు లేని నిరుపేదలు ఇంటిని నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాదు.. వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించాం. తెలంగాణలో 3 కోట్ల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

సంక్షేమ పథకాల చరిత్రలో సన్న బియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణను పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు తోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటివరకు రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**

మూసీని పునరుజ్జీవింప చేయడంతో పాటు బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్నాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం. రూ.24 వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం. ప్రభుత్వ ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్'కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం.

**దేశ సమగ్రత కోసం రాజకీయాలకు అతీతంగా..**

ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం కల్పించాం. 100కు పైగా దేశాల నుంచి పోటీల్లో పాల్గొన్నారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని 'తెలంగాణ.. జరూర్ ఆనా'అంటూ ప్రపంచం నలుదిశలా చాటారు. పహల్గాం దాడి నేపథ్యంలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం.

**కవులు, కళాకారులకు రూ.కోటి చొప్పున పురస్కారం**

తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబసభ్యులు, ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎం.. వివిధ పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖలకు చెందిన పోలీసులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ జరిపిన కవాతు ఆకట్టుకుంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జానపద కళాకారులు ప్రదర్శనలిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, తెలంగాణ ప్రజాపోరాటానికి స్ఫూర్తినిచ్చిన 9 మంది కవులు, కళాకారులకు సీఎం రేవంత్‌రెడ్డి కోటి రూపాయల చొప్పున నగదు పురస్కారం అందజేశారు. 2024 డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా 9 మందికి ఒక్కొక్కరికి కోటి రూపాయల నగదు పురస్కారం అందించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ మేరకు పురస్కారాలను చెక్కుల రూపంలో అందించిన సీఎం.. వారి సేవలను కొనియాడారు.

అవార్డు అందుకున్న గద్దర్ సతీమణి..

దివంగత ప్రజాకవి గద్దర్ తరపున ఆయన సతీమణి విమల, గూడ అంజయ్య తరపున ఆయన సతీమణి హేమనళిని, బండి యాదగిరి తరపున ఆయన కుటుంబసభ్యులు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. గోరటి వెంకన్న విదేశాల్లో ఉండడంతో ఆయన కుమార్తె సుప్రజ స్వీకరించారు. వీరితోపాటు అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, శిల్పి ఎక్కా యాదగిరి రావు, జర్నలిస్టు పాశం యాదగిరికి నగదు పురస్కారాలు అందజేశారు. బహు భాషా సాహితీవేత్త నలిమెల భాస్కర్‌కు కాళోజీ పురస్కారం అందించి గౌరవించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీస్ అధికారులకు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, మరో 11 మందికి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు.

# యువతకు నైపుణ్యకల్పనే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి




శుభసూచకంగా భావించే ప్రతిమపై సీఎం రేవంత్‌రెడ్డి, కితాక్యూషా నగర మేయర్ కజుహిసా టకేచీ సంతకాలు చేశారు. దాన్ని కజుహిసా టకేచీ.. రేవంత్‌కు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అన్ని రకాల వనరులను సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచంలోని వివిధ దేశాలతో భాగస్వామ్యం ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత ఏప్రిల్‌లో నేను జపాన్‌ను సందర్శించినప్పుడు.. అక్కడి అభివృద్ధిని, మీ పనిని దగ్గరగా చూశాను. ఎకో టౌన్ మోడల్‌తో ఉన్న కిటాక్యుషూ నగరాన్ని చూసి చాలా ప్రేరణ పొందాను. హైదరాబాద్‌లోనూ అలాంటి నమూనాను అభివృద్ధి చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం జపాన్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాలు, పట్టణ ఆవిష్కరణల్లో సహకారానికి పునాది కానున్నాయి. కితాక్యూషా నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మా విద్యార్థులు జపాన్ భాష నేర్చుకోవాలని, అక్కడి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుకుంటున్నారు. యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషిచేస్తా. హైదరాబాద్, కితాక్యూషా మధ్య విమాన కనెక్టివిటీ కోసం ప్రయత్నిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జపాన్ దేశ ఉన్నతాధికారులు, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, సీఎస్ కె.రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జపాన్‌లోని కితాక్యూషా నగర స్ఫూర్తితో రాష్ట్రంలో 80 ఎకరాల్లో ఎకో టౌన్‌ను ఏర్పాటుచేసి అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని టీ హబ్‌లో 'ఫ్రమ్ కితాక్యూషా టూ తెలంగాణ: కేటలైసింగ్ సస్టైనబుల్ ఇండస్ట్రియల్ గ్రోత్' అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంతో అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. ఏడాదిన్నరలో రాష్ట్రానికి సుమారు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చేందుకు మా ప్రభుత్వం కృషి చేసింది. రాష్ట్రంలో జపాన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సాహకాలు అందిస్తాం. ఇప్పటికే రాష్ట్రానికి చెందిన 50 మంది యువతకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు లభించాయి. మరికొందరికి అవకాశాల కోసం జపనీస్ నేర్పిస్తున్నాం. రాబోయే రోజుల్లో నెట్ జీరో లక్ష్యాలు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, డిజిటల్ ఇన్నోవేషన్ తదితర అంశాల్లో కితాక్యూషా నగరంతో కలిసి పనిచేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీని పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ సదస్సులో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కజుహిసా టకేచీ, రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ సెల్ డైరెక్టర్ అవినాష్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ... భిన్న సంస్కృతుల మేళవింపు

-మొదటిపేజీ తరువాయి

డా.టి.దశరథరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 72వ మిస్ వరల్డ్ విజేత, థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత, రన్నరప్‌లు... మిస్ ఇథియోపియా హాసెట్ డెరెజే, మిస్ పోలండ్ మయా క్లైడా, మిస్ మార్టినిక్ ఆరేలి జోచిమ్‌తోపాటు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు రాజ్‌భవన్‌కు సోమవారం సాయంత్రం చేరుకున్నారు. ఫొటోషూట్ అనంతరం మిస్ వరల్డ్ విజేతను, రన్నరప్‌లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి గవర్నర్ దంపతులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సుందరీమణులు మాట్లాడుతూ... "తెలంగాణ ఆతిథ్యంతోపాటు సంస్కృతి, సంప్రదాయాలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రయాణం మాకెంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రపంచపటంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు లభించింది" అని పేర్కొన్నారు.

**విశిష్ట సేవలందించిన పలువురికి గవర్నర్ సన్మానం**

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని రాజ్‌భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉద్యమకారులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురిని సన్మానించారు. వారిలో... ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఆర్సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్.విజయ్, హైదరాబాద్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ బీజేరావు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ఎన్సీసీ కర్నల్ సమీర్‌శర్మ, ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు, చిందు యక్షగాన కళాకారుడు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, జానపద కళాకారుడు అంతడుపుల నాగరాజు, తరుణ్ భాస్కర్, దారూరి రాఘవాచారి, చింతపల్లి వసుంధరరెడ్డి, సీవీ అంబాజీ, రచయిత, కవి మామిడి హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చినట్లు రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యమంత్రి ప్రకటించారని, దీనికి సంబంధించిన జీవో, ఆధారాలను చూపితే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని భారాస నేతలు ఘనంగా నిర్వహించారు. శాసనమండలి పక్షనేత మధుసూదనాచారి జాతీయ జెండాతోపాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అమరవీరులకు, ఆచార్య జయశంకర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ... "కాంగ్రెస్ నేతలకు కృష్ణా నదిలోని మన వాటా నీటిని వాడుకునే తెలివిలేదు. బనకచర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే భారాస సుప్రీంకోర్టుకు వెళ్లి ప్రాజెక్టును అడ్డుకుంటుంది. భాజపా ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆ ప్రాజెక్టును అడ్డుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.12వేల కోట్లను నలుగురు బడా గుత్తేదారులకే కట్టబెట్టారు. సీఎంకు సన్నిహితంగా ఉన్న ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ ఛైర్మన్, ఒక ఐఏఎస్ అధికారి మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. చిత్తశుద్ధి ఉంటే వీటికి సంబంధించిన సీసీ ఫుటేజీని బయటపెట్టాలి. భారాస కార్యకర్తలను నేతలను, ప్రజాప్రతినిధులను ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్న పోలీసు, ఇతర అధికారుల పేర్లను రెడ్ బుక్‌లో రాసుకుంటాం. సచివాలయానికి అంబేద్కర్ పేరున్నందుకే, పక్కనే ఆయన విగ్రహం కనిపిస్తున్నందుకే అక్కడికి పోకుండా కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి సమీక్షలు చేస్తున్నారా రేవంత్‌రెడ్డి?" అంటూ హరీశ్‌రావు ప్రశ్నించారు. "తెలంగాణ కోసం కేసీఆర్ తన పదవులకు రాజీనామా చేయగా నాడు తెదేపాలో ఉన్న రేవంత్‌రెడ్డి ఉద్యమకారులపై తుపాకీ పట్టుకుని వెళ్లారు. అప్పటి భాజపా ఇద్దరు ఎమ్మెల్యేలలో యెండల లక్ష్మీనారాయణ రాజీనామా చేస్తే కిషన్‌రెడ్డి వెన్నుచూపారు" అని ఆరోపించారు. అంతకుముందు నేతలు మధుసూదనాచారి, వినోద్‌కుమార్, ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, సీహెచ్ మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, వాణీదేవి, పొన్నాల లక్ష్మయ్య, సలీం తదితరులు మాట్లాడుతూ... "తెలంగాణ ఆషామాషీగా రాలేదు. ప్రత్యేక రాష్ట్రానికి అనుకూలంగా 32 పార్టీల మద్దతు లేఖలు సంపాదించేందుకు కేసీఆర్ చాలా కష్టపడ్డారు. రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కాంగ్రెస్, భాజపాలు దుష్ప్రచారం చేస్తున్నాయి" అని ఆరోపించారు.

## బెట్టింగ్ యాప్ కేసుల్లో తర్జనభర్జన




రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌లపై నమోదైన కేసుల దర్యాప్తులో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ యాప్‌లన్నీ విదేశాల నుంచి నిర్వహిస్తున్న నేపథ్యంలో వాటి నుంచి సమాచారం రాబట్టడంలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. వాస్తవానికి తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల వినియోగంపై నిషేధమున్నప్పటికీ.. వినియోగదారులు అడ్డదారుల్లో తమ లొకేషన్ ఇతర ప్రాంతాల్లో ఉన్నట్లు చూపిస్తూ వాటిని డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులను బాధ్యుల్ని చేయడం అంత సులువు కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**సెలబ్రిటీలకు చెల్లింపుల లెక్కలు తేల్చేందుకు**

మరోవైపు ఈ యాప్‌లకు ప్రచారం చేసిన పలువురు వెండితెర, బుల్లితెర నటులు, యూట్యూబర్లపై కేసులు నమోదయ్యాయి. వీరి ప్రమోషన్లతో యువత ఆకర్షితులై ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లకు పాల్పడి రూ.కోట్లలో సొమ్ము పోగొట్టుకున్నారు. చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇలాంటి కేసులు రాష్ట్రవ్యాప్తంగా పదుల సంఖ్యలో నమోదైనప్పటికీ ప్రస్తుతానికి సిట్ అధికారులు నాలుగింటినే ఎంపిక చేసుకొని వాటిని కొలిక్కి తెచ్చే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా ప్రచారకర్తలు యాప్ నిర్వాహకుల నుంచి ఎంత మొత్తం తీసుకున్నారనే లెక్కలు రాబట్టాలని సిట్ నిర్ణయించింది. దర్యాప్తు క్రమంలో ఎదురయ్యే సమస్యల్ని పరిష్కరించే విషయంలో ప్రామాణిక కార్యాచరణ విధానం(ఎస్‌వోపీ) రూపొందించాలని భావిస్తున్నారు. తద్వారా మిగిలిన కేసుల దర్యాప్తును ముందుకు తీసుకెళ్లే విషయంలో ఆయా దర్యాప్తు అధికారులకు ఇది ఉపయుక్తమవుతుంది. ఈ నేపథ్యంలోనే దర్యాప్తునకు అవసరమైన సమాచారం కోరుతూ విదేశాల్లోని ఆయా యాప్‌ల నిర్వాహకులకు లేఖలు రాశారు. అయితే వారు అంత సులభంగా స్పందిస్తారా..? అనే అంశంపై స్పష్టత లేదు. అలా రాకపోతే దర్యాప్తును ముందుకు తీసుకెళ్లడం అంత సులువు కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ఉమ్మడి కార్యాచరణ లేకుంటే అసాధ్యమే..**

సిట్ దర్యాప్తుతో మాత్రమే బెట్టింగ్ దందా మూలాలు పెకిలించడం సాధ్యం కాదనే వాదన వినిపిస్తోంది. వాస్తవానికి బెట్టింగ్ యాప్‌లపై కొన్ని రాష్ట్రాల్లో నిషేధం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంతోపాటు కేంద్రం ఉమ్మడి కార్యాచరణ అవసరమని దర్యాప్తు అధికారులు స్పష్టం చేస్తున్నారు. విదేశాల్లోని బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకుల నుంచి ప్రమోటర్లకు చెల్లింపుల వివరాలు రాబట్టాలంటే కేంద్రం జోక్యం తప్పనిసరని చెబుతున్నారు. లేదంటే సిట్ దర్యాప్తు అంత సులభంగా కొలిక్కి రాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# సీఎం పీఠంవైపు చిరాగ్ చూపు?

**అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగే యోచనలో కేంద్ర మంత్రి**

పట్నా



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కీలకమైన బిహార్‌లో రాజకీయ ముఖచిత్రం అనూహ్యంగా మారేలా కన్పిస్తోంది. కేంద్ర మంత్రి, లోక్‌జన్‌శక్తి (రాం విలాస్) పార్టీ అధినేత చిరాగ్ పాశ్వాన్ బిహార్ సీఎం పీఠంపై కన్నేసినట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదే విషయాన్ని పరోక్షంగా వెల్లడించారు చిరాగ్. బిహార్ రాష్ట్రానికి సేవ చేయడానికే తాను రాజకీయాల్లో వచ్చానని, కేంద్రంలో పనిచేయడానికి కాదని ఆయన కుండబద్దలు కొట్టారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "నేను ఎక్కువ కాలం కేంద్ర రాజకీయాల్లో కొనసాగాలనుకోవడం లేదు. నేను రాజకీయాల్లోకి రావడానికి కారణం బిహార్, బిహార్ ప్రజలు. 'బిహార్ ఫస్ట్, బిహారీ ఫస్ట్' అనే నా దార్శనికతను ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నాన"ని అన్నారు. ఢిల్లీలో ఉంటూ బిహార్ కోసం నేరుగా పనిచేయడం కష్టమని తనకు అర్థమైందన్నారు. ఇదే విషయాన్ని పార్టీలో చర్చించినట్టు చెప్పారు. "నేను నా ఆలోచనలను పార్టీ ముందు ఉంచాను. నేను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల పార్టీకి ప్రయోజనం చేకూరుతుందా లేదా అనేది పార్టీయే అంచనా వేస్తుంద"ని అన్నారు.

**సీఎం పదవికి ఖాళీ లేదు**

తాను అసెంబ్లీకి పోటీ చేయడం వల్ల ఎన్డీఏ కూటమికి లాభం జరుగుతుందని భావిస్తే.. బరిలోకి దిగేందుకు సిద్ధమని ప్రకటించారు. "కొన్నిసార్లు జాతీయ నాయకులు రాష్ట్ర ఎన్నికలలో పోటీ చేసినప్పుడు అది పార్టీ పురోభివృద్ధికి దోహదపడుతుంది. మా భాగస్వామ్యం కూటమికి సహాయపడితే, బిహార్‌లో %చీణాు% బలోపేతానికి ఉపయోగపడితే నేను అసెంబ్లీకి పోటీ చేస్తాన"ని చిరాగ్ అన్నారు. సీఎం పదవిపై తాను కన్నేసినట్టు వచ్చిన వార్తలను ఆయన తోసిపుచ్చారు. బిహార్‌లో ముఖ్యమంత్రి పదవికి ఖాళీ లేదని, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని చెప్పారు. కాగా, పాశ్వాన్ ఇంతకు ముందు ఎప్పుడూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఇటీవల కాలంలో బిహార్‌పై ఆయన ఫోకస్ చేయడంతో జాతీయ రాజకీయాల నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతారని వార్తలు వస్తున్నాయి.

**జనరల్ సీటు నుంచి పోటీ!**

చిరాగ్ పాశ్వాన్ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో దిగడం ఖాయమని పార్టీ వర్గాలు అంటున్నాయి. జూన్ 8న జరిగే ఎల్జేపీ నవ సంకల్ప సభలో నేతలంతా ఈ మేరకు చిరాగ్‌ను కోరుతూ తీర్మానం చేస్తారని చెబుతున్నారు. ఆయన సీఎం అభ్యర్థిగా బరిలో దిగాల్సిందేనని పార్టీ ఎంపీ అరుణ్ భారతి ఆదివారం పీటీఐతో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. ఇది పార్టీ కార్యకర్తలు, శ్రేణుల మూకుమ్మడి డిమాండ్ అని చెప్పారు. అంతేగాక చిరాగ్ ఎస్సీ నియోజకవర్గం నుంచి కాకుండా జనరల్ సీటు నుంచి పోటీ చేయాలని ఆయన సూచించారు. తద్వారా చిరాగ్ ఏదో ఒక సామాజికవర్గానికి మాత్రమే కాకుండా రాష్ట్రం మొత్తానికీ ప్రాతినిధ్యం వహిస్తున్నారన్న సంకేతాలు పంపడం వీలవుతుందని అభిప్రాయపడ్డారు. "చిరాగ్ రాజకీయ ప్రస్థానం పూర్తిగా బిహార్‌తోనే ముడిపడి ఉంది. మూడుసార్లు ఎంపీగా నెగ్గినా, ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గంలో ఉన్నా 'బిహార్ ఫస్ట్, బిహారీ ఫస్ట్' అన్నదే తొలినుంచీ ఆయన నినాదం. చిరాగ్ స్వప్నమైన స్వయంసమృద్ధ బిహార్ సాకారం కావాలంటే ఆయన సారథ్యంలోనే సాధ్యం. రాష్ట్ర ప్రజలు కూడా అదే కోరుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర పోషించాలని ముక్త కంఠంతో అడుగుతున్నారు. చిరాగ్ అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగాలంటూ ఇటీవల ఎల్జేపీ ఎగ్జిక్యూటివ్ భేటీలో కూడా ఏకగ్రీవ తీర్మానం చేశాం" అని భారతి వివరించారు. బిహార్ అసెంబ్లీకి వచ్చే అక్టోబర్లో ఎన్నికలు జరగనున్నాయి. వాటిని బీజేపీ, జేడీ(యూ), ఎల్జేపీలతో కూడిన ఎన్డీఏకుబీ ఆర్జేడీ సారథ్యంలోని మహాఘట్‌బంధన్‌కు మధ్య ప్రత్యక్ష పోరుగా భావిస్తున్నారు. కొత్తగా తెరపైకి వచ్చిన ప్రశాంత్ కిశోర్ పార్టీ జన్ సురాజ్ ఏ మేరకు ఉనికి చాటుకుంటుందన్నది కూడా ఆసక్తికరం.

# తిరిగి చలామణిలోకి రూ. 2000 నోట్లు?

**న్యూఢిల్లీ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు ఇప్పటికీ చెల్లుబాటు అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని ఖీఃఎ స్పష్టం చేసింది. ఆర్బీఐ రూ.2000 కరెన్సీ నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ, అవి ఇంకా పూర్తి స్థాయిలో వెనక్కి రాలేదు. ఆర్థిక వ్యవస్థలో ఇప్పటికీ వేల కోట్ల రూపాయల విలువైన రెండువేల నోట్లు ఉన్నాయని ఆర్బీఐ తాజాగా వెల్లడించింది. రిజర్వ్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2025 మే 31 నాటికి ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని తేలింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆనాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో ఇప్పటికే 98.26 శాతం తమ వద్దకు తిరిగి వచ్చాయని ఆర్బీఐ తెలిపింది.

**పోస్టాఫీస్ ద్వారా..**

అయినప్పటికీ, మిగిలిన రూ.2 వేల నోట్లను ఆర్బీఐ 19 కేంద్రాల ద్వారా ఇప్పటికీ స్వీకరిస్తోంది. ఈ ఆఫీసులు దేశవ్యాప్తంగా ఉన్నాయి. కాబట్టి ప్రజలు తమ వద్ద ఉన్న ఈ నోట్లను అక్కడ డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపింది. దీంతోపాటు అక్టోబర్ 9, 2023 నుంచి వ్యక్తులు, వ్యాపారస్తులు తమ రూ. 2000 నోట్లను ఇండియా పోస్ట్ ద్వారా ఖీఃఎ ఆఫీసులకు పంపవచ్చని వెల్లడించింది. ఈ నోట్ల విలువను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. ఈ సౌలభ్యం ప్రజలకు సులభంగా నోట్లను తిరిగి ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. వాస్తవానికి, ఈ నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవడానికి లేదా డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం 2023 అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఆ గడువు ముగిసిన తర్వాత, అంటే 2023 అక్టోబర్ 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను మార్చుకోవడానికి లేదా తమ ఖాతాల్లో జమ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వ్యక్తులు లేదా సంస్థలు నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ప్రజలు ఎందుకు తిరిగి ఇవ్వలేదు అనడానికి అందుకు అనేక కారణాలు ఉండవచ్చు. కొంతమంది మరచిపోయి ఉండవచ్చు. మరికొంత మందికి సమాచారం తెలియకపోవచ్చు. ఇంకొందరు ఈ నోట్లు వ్యక్తిగతంగా నిల్వ చేసుకుని ఉండవచ్చు. కారణం ఏదైనా సరే, ఖీఃఎ ఇప్పటికీ వాటిని తీసుకునేందుకు అవకాశం ఇస్తోంది. కాబట్టి వాటిని వీలైనంత త్వరగా మార్చుకోండి.



# టర్కీ ఆర్థికం..అతలాకుతలం

**న్యూఢిల్లీ :** టర్కీ ఇటీవలి సంవత్సరాలలో పాకిస్థాన్‌తో రాజకీయ, సైనిక సంబంధాలను బలోపేతం చేసింది. 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు భారత్?టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి. అదనంగా, టర్కీ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా దౌత్యపరమైన వైఖరి అవలంబించడం వంటివి ఈ నిర్ణయానికి కారణమయ్యాయి. భారత ప్రభుత్వం ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఉన్న విమాన లీజు ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి ముగించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా దాని ఏవియేషన్ రంగానికి గణనీయమైన ఆఘాతం కలిగిస్తుంది. ఇండిగో భారత్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్ కావడంతో, ఈ ఒప్పందం ముగింపు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక నష్టాన్ని తెస్తుంది.టర్కీ పాకిస్థాన్‌కు అందిస్తున్న డ్రోన్‌లు, ఇతర సైనిక సామగ్రి భారత భద్రతకు ముప్పుగా భావించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ చర్యను తీసుకుంది. వాణిజ్య, విద్యా సంబంధాలు: భారత్ టర్కీతో వాణిజ్యం, విద్యా రంగాలలో సంబంధాలను సైతం తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఐఐటీ బొంబాయి, జేఎన్‌యూ వంటి సంస్థలు టర్కీతో సహకారాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉంది.ఈ నిర్ణయం భారత్?టర్కీ దౌత్య సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది.భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం పంపింది. ఈ చర్య భారత్ యొక్క దృఢమైన విదేశాంగ విధానాన్ని, జాతీయ ఆసక్తులను కాపాడుకోవడంలో దాని నిబద్ధతను సూచిస్తుంది.టర్కీతో విమాన లీజు ఒప్పందాన్ని ముగించాలని ఇండిగోకు భారత్ ఆదేశించడం ద్వారా టర్కీ ఆర్థిక, వాణిజ్య రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ చర్య భారత్?టర్కీ సంబంధాలలో కొత్త ఒత్తిడిని సష్టించినప్పటికీ, జాతీయ భద్రత, దౌత్య సమతుల్యతను కాపాడుకోవడంలో భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తుందిభారత ప్రభుత్వం టర్కీతో వాణిజ్య సంబంధాలపై కఠిన నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రతా ఆందోళనలు, టర్కీ యొక్క పాకిస్థాన్‌కు మద్దతు నేపథ్యంలో, ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో విమాన లీజు ఒప్పందాన్ని మూడు నెలల్లో ముగించాలని కేంద్రం ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ యొక్క ఇటీవలి చర్యలు, ముఖ్యంగా పాకిస్థాన్‌కు డ్రోన్‌లు, సైనిక సహాయం అందించడం వంటి వాటిపై భారత్ ఆందోళనలకు ప్రతిస్పందనగా వచ్చింది.టర్కీ ఇటీవలి సంవత్సరాలలో పాకిస్థాన్‌తో రాజకీయ, సైనిక సంబంధాలను బలోపేతం చేసింది. 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు భారత్?టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి. అదనంగా, టర్కీ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా దౌత్యపరమైన వైఖరి అవలంబించడం వంటివి ఈ నిర్ణయానికి కారణమయ్యాయి.భారత ప్రభుత్వం ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఉన్న విమాన లీజు ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి ముగించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా దాని ఏవియేషన్ రంగానికి గణనీయమైన ఆఘాతం కలిగిస్తుంది. ఇండిగో భారత్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్ కావడంతో, ఈ ఒప్పందం ముగింపు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక నష్టాన్ని తెస్తుంది.టర్కీ పాకిస్థాన్‌కు అందిస్తున్న డ్రోన్‌లు, ఇతర సైనిక సామగ్రి భారత భద్రతకు ముప్పుగా భావించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ చర్యను తీసుకుంది. వాణిజ్య, విద్యా సంబంధాలు: భారత్ టర్కీతో వాణిజ్యం, విద్యా రంగాలలో సంబంధాలను సైతం తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని కొన్ని సోషల్ మీడియా పోస్ట్‌లు సూచిస్తున్నాయి. ఐఐటీ బొంబాయి, జేఎన్‌యూ వంటి సంస్థలు టర్కీతో సహకారాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉంది.ఈ నిర్ణయం భారత్?టర్కీ దౌత్య సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది.భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం పంపింది. ఈ చర్య భారత్ యొక్క దృఢమైన విదేశాంగ విధానాన్ని, జాతీయ ఆసక్తులను కాపాడుకోవడంలో దాని నిబద్ధతను సూచిస్తుంది.టర్కీతో విమాన లీజు ఒప్పందాన్ని ముగించాలని ఇండిగోకు భారత్ ఆదేశించడం ద్వారా టర్కీ ఆర్థిక, వాణిజ్య రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ చర్య భారత్?టర్కీ సంబంధాలలో కొత్త ఒత్తిడిని సష్టించినప్పటికీ, జాతీయ భద్రత, దౌత్య సమతుల్యతను కాపాడుకోవడంలో భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తుంది.

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలకపాత్ర

న్యూఢిల్లీ

అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలకపాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని మోదీ చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారం నాడు పాల్గొన్నారు. విమానయాన రంగంతోపాటు అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 'ఈ సదస్సులో చర్చించిన అంశాలు ప్రపంచ వైమానిక రంగంలో కొత్త దిశకు మార్గం సుగమం కావాలి. ఈ రంగంలో లెక్కలేనన్ని అవకాశాలను మనం అందిపుచ్చుకుని, వాటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకోగలమనే నమ్మకం నాకు ఉంది. ఇవాళ వందలాది కిలోమీటర్ల దూరాలు, ఖండాంతర ప్రయాణాలు కొన్ని గంటల్లోనే చేయగలుగుతున్నాం. అయితే 21వ శతాబ్దపు ప్రపంచ కలలు, మన అనంతమైన ఊహలు ఆగిపోకూడదు. నూతన ఆవిష్కరణలు, సాంకేతికత అప్‌గ్రేడేషన్ గతం కంటే ఎంతో వేగంగా ముందుకు వెళ్తున్నాయని' మోదీ అన్నారు. నాలుగు దశాబ్దాల తర్వాత ఈ ఈవెంట్ ఇండియాలో జరుగుతోందని, ఈసారి చాలా మార్పులు వచ్చాయని ప్రధాని అన్నారు. ఇవాళ ఇండియా మరింత ధీమాతో ఉందని, గ్లోబల్ ఏవియేషన్ ఎకోసిస్టమ్‌లో భారత్ అతిపెద్ద మార్కెట్ మాత్రమే కాకుండా, విధాన నాయకత్వం, నవీకరణ, సమ్మిళిత వృద్ధికి ప్రతీకగా ఉన్నామని చెప్పారు. ఈరోజు గ్లోబల్ స్పేస్ ఏవియేషన్ కన్వర్జెన్స్‌లో లీడర్‌గా భారత్ నిలిచిందని, దేశీయ పౌర విమానయాన రంగంలో గత దశాబ్ద కాలంలో ఇండియా చారిత్రక ఎదుగుదల అందరికీ తెలిసిందేనని అన్నారు. కాగా, ఐఏటీఏ 81వ వార్షిక సాధారణ సమావేశంతోపాటు ప్రపంచ వైమానికి రవాణా శిఖరాగ సదస్సు (డబ్ల్యూఏటీఎస్) కూడా జూన్ 1న మొదలై జూన్ 3 వరకూ జరుగనుంది. ఈ సమావేశంలో ప్రపంచ విమానయాన పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, అంతర్జాతీయ ప్రసార మాధ్యమాల ప్రతినిధులు సహా 1,600 మందికి పైగా ప్రతినిధలు హాజరవుతున్నారు.

## సైనిక శిబిరంపై మృత్యుచరియ!

గ్యాంగ్‌టక్

ఈశాన్య రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు, విరిగిపడుతున్న కొండచరియలు బీభత్సం సృష్టిస్తున్నాయి. సిక్కింలోని మంగన్ జిల్లా ఛాతెన్‌వద్ద ఒక సైనిక శిబిరంపై కొండచరియలు విరిగి పడటంతో ముగ్గురు సైనికులు మరణించారు. నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం రాత్రి చోటుచేసుకున్న ఈ ఘటనలో మరో ఆరుగురు సైనికులు గల్లంతయ్యారని రక్షణ శాఖ అధికారి ఒకరు సోమవారం వెల్లడించారు. మరణించిన సైనిక సిబ్బందిని హవల్దార్ లఖ్వీందర్ సింగ్, లాన్స్‌నాయక్ మునీశ్ ఠాకుర్, పోర్టర్ అభిషేక్ లఖాడాగా గుర్తించారు. వరదలు, కొండచరియలు విరిగిపడిన కారణంగా సిక్కింలో వేర్వేరుచోట్ల చిక్కుకుపోయిన 100 మంది పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని లోహిత్ జిల్లాలో మరో వ్యక్తి వరదల్లో మృతి చెందడంతో రాష్ట్రంలో ఈ ప్రకృతి వైపరీత్యంలో మరణించినవారి సంఖ్య 10కి చేరింది. అస్సాంలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మణిపుర్‌లో ఎడతెగని వర్షాల మూలంగా నదులు పొంగి కట్టలు తెగడంతో 19 వేల మందికి పైగా దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారు. మిజోరంలో 211 చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో 156 గ్రామాల్లో కుండపోత వర్షం విధ్వంసం సృష్టించింది.

## ఆకాశంలోనే విమానాన్ని ఢీకొన్న పక్షి

రాంచీ



గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఇండిగో సంస్థకు చెందిన ఓ విమానాన్ని పక్షి ఢీ కొట్టడంతో రాంచీ విమానాశ్రయంలో అత్యవసరంగా దించేశారు. 175 మంది ప్రయాణికులున్న ఈ విమానం సోమవారం మధ్యాహ్నం పట్నా నుంచి కోల్‌కతాకు బయలుదేరింది. రాంచీకి సమీపంలో మూడు నుంచి నాలుగువేల అడుగుల ఎత్తులో ఉన్నప్పుడు విమానాన్ని పక్షి ఢీకొట్టింది. దీనిని గుర్తించిన పైలట్ విమానయాన సంస్థకు సమాచారం అందించి, రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయంలో అత్యవసరంగా దించేశారు.. ఈ ప్రమాదంలో ప్రయాణికులు సహా సిబ్బందికి ఎలాంటి హాని కలగలేదు. కానీ విమానం ముందుభాగం కాస్త దెబ్బతిన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతి పార్టీలు



-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా నడిపిందని మండిపడ్డారు. గతంలో సోనియా గాంధీని 'తెలంగాణ పాలిట దయ్యం' అన్న రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రి పదవి రాగానే దేవతగా పొగడటం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, ఇది టీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల వల్లే అని స్పష్టం చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని పార్టీలకన్నా ముందుగా బీజేపీ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నదని, జేఏసీలో చేరిన ఏకైక జాతీయ పార్టీ బీజేపీయేనని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పునః నిర్మించాలంటే బీజేపీనే ప్రత్యామ్నాయమని అన్నారు. "ఒట్టేసి చెబుతున్నా.. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. తెలంగాణను నీతి, నిజాయితీ, అంకితభావంతో అభివృద్ధి చేస్తాం. ఇది బీజేపీ మాట. ప్రధాని మోదీ మాట" అని కిషన్‌రెడ్డి ప్రకటించారు. మూడు తరాల ఉద్యమం, వేల మంది బలిదానాల ఫలితంగా తెలంగాణ ఆవిర్భవించిందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

# అనితర సాధ్యాలు సంగం లక్ష్మీబాయి సేవలు

తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు స్వాతంత్ర్య సంగ్రామంలో మహిళలను ముందుండి నడిపించిన ధీర వనిత ఆమె. బాలికల, స్త్రీల సంక్షేమం కోసం నిరంతరం తపించి, జీవితాంతం చిత్త శుద్ధితో పాటుపడిన సేవా నిరతికి ప్రతిరూపం ఆమె. స్వాతంత్ర్య సమర యోధురా లుగా తామ్రపత్ర గ్రహీత ఆమె. శాసన సభ్యురాలిగా, విద్యా మంత్రిణిగా, ఆంధ్రప్రదేశ్ సామాజిక, సంక్షేమ సలహా బోర్డు కోశాధికారిణిగా, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్‌గా, ఆంధ్ర మహిళా సభ సభ్యురా లిగా, అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాధ్యు రాలిగా సమర్ధ వంతంగా పనిచేసి, ప్రశంసలు అందుకున్న బహుముఖ ప్రజ్ఞా శాలి ఆమె. ఆమే ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభ సభ్యురాలైన తొలి మహిళగా గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి. సంగం లక్ష్మీబాయి(జూలై 27, 1911 – జూన్ 3, 1979) 1911, జూలై 27 న ఘటకేసర్ సమీపం లోని ఒక కుగ్రామంలో జన్మిం చారు. బాల్యం లోనే తల్లి దండ్రులు, చిన్నతనం లోనే వివాహమై భర్త చని పోవడంతో ఆమె అనాథ అయ్యారు. చాలా చురుకైన బాలిక కావడంతో మద్రాసు ఆంధ్ర మహిళా సభలో చదువుకునే అవకాశం లభ్య మైంది. కార్వే విశ్వ విద్యాల యం, ఉన్నవ లక్ష్మీ బాయమ్మ ప్రారంభించిన శారదా నికేతన్, మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో చదువు కున్నారు. అక్కడ ఉన్నత చదువుల అనంతరం తిరిగి హైదరాబాద్‌కు చేరు కున్నారు. నారాయణ గూడలో ఉన్న రాజా బహదూర్ వెంకట్రామి రెడ్డి ఉమెన్స్ కాలేజ్ హాస్టల్ బాధ్యతలు చూసు కుంటూనే మరోవైపు స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఎంతోమంది మహిళలను ఉద్యమాల్లో భాగస్వాములను చేశారు. ఆమె సాంఘిక సేవలోనే పూర్తి సమయం వెచ్చించి ఆ తర్వాత రాజకీయాలలో చేరారు. ఆమె విద్యార్థిగా ఉన్న రోజులలో సైమన్ కమీషన్ ను వ్యతిరే కించారు. ఉప్పు సత్యాగ్రహం (1930–31) లో క్రియాశీలంగా పాల్గొని ఒక సంవత్సరం



జైలు శిక్ష అనుభవించారు. స్వామి రామానందతీర్థ ఆధ్వర్యంలో సాగిన నిజాం వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర వహించారు. 1932లో శాసనోల్లంఘనలో పాల్గొని అరెస్ట్ అయి రాయవెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. ఆమె వినోభా భావే యొక్క తొలి పాద యాత్రకు తెలంగాణ లో సారథ్యం వహించారు. 1950లో భూదానోద్యమ యాత్ర కోసం తెలంగాణకు వచ్చిన ఆచార్య వినోబా బావే ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించారు. ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లడంతో పాటు 16 గ్రామాలు తిరిగి 314 ఎకరాల భూమిని సేకరించారు. 1947–48లో తెలంగాణ విమోచనో ద్యమం లోనూ పాల్గొన్నారు. విమోచన అనంతరం సేవా కార్యక్ర మాలలో పాల్గొన్నారు. ఆమె 1952 లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. బూర్గుల రామకృష్ణారావు కేబినెట్‌లో విద్యాశాఖ సహాయ మంత్రిగా 1954 నుంచి 1956 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె హయాంలోనే తెలంగాణ జిల్లాల్లో బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు ప్రారంభ మయ్యాయి. మంత్రిగా సంపాదన మొత్తాన్ని స్త్రీ సేవాసదన్‌కు ఉపయోగించారు. 1955లో దాన్ని తన సహచరు లైన కేవీ రంగారెడ్డి, ఎ.శ్యామలా దేవి, పి.లలితాదేవి, పాశం పాపయ్య, ఎం.భోజ్‌రెడ్డితో కలిసి ఇందిరా సేవా సదన్‌గా రిజిస్టర్ చేయించారు. తద్వారా అనాథ మహిళలు, శిశువులకు ఉచిత విద్యనందించారు. సంతోష్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం ఐ.ఎస్.సదన్ గా పిలవబడుతున్న ప్రాంతంలో ఆమెకు రెండెకరాల స్థలంలో ఇల్లుండేది. తమ సొంత ఇంటిలోనే అనాథ శరణాల యాన్ని ప్రారంభించారు. అదే కాకుండా రాధికా మెటర్నిటీ హెూమ్, వసు శిశువిహార్, మాశెట్టి హనుమంతు గుప్తా బాలికల ఉన్నత పాఠశాలల యొక్క స్థాపనలో ఆమె పాత్రలు మరిచి పోలేనివి. లక్ష్మీబాయి సేవల గురించి తెలుసుకున్న నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా వచ్చి సాయం చేశారు. నాటి డిప్యూటీ సీఎం కొండా వెంకట రంగారెడ్డితో పాటు ఇందిరా గాంధీ కూడా సేవా సదనం నిర్వహణకు తోడ్పాటు అందించారు. 1957లో మెదక్ నియోజక వర్గం నుండి 2వ లోకసభకు ఎన్నికయ్యారు. 1962 లో 3వ లోకసభకు ఎన్నికయ్యారు. మూడవ సారి 1967లో 4వ లోకసభకు వరుసగా మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. హైదరాబాదు యాదవ మహా జన సమాజం అధ్యక్షురాలిగా, అఖిల భారత విద్యార్థి సంఘం ఉపాధ్యక్షు రాలిగా, హైదరా బాదు ఫుడ్ కౌన్సిల్, ఆంధ్ర యువతి మండలి అధ్యక్షు రాలిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ సలహా బోర్డుకు కోశాధికారిణిగా, హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగ కన్వీనరుగా ఉన్నారు. ఆమె పద్దెనిమిదేళ్ల పాటు ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెసు కమిటీ బాధ్యురాలిగా కొన్నాళ్లు పని చేశారు. స్వాతంత్ర్య సమర యోధురాలిగా గుర్తించిన భారత ప్రభుత్వం ఆమెకు తామ్రపత్రం ఇచ్చి గౌరవించింది. 1979లో మరణించే వరకు లక్ష్మీబాయి స్త్రీలు, బాలికల సంక్షేమం కొరకు నిర్విరామ, అసమాన కృషి చేశారు.

# ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల జీవనయానం

తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది. 1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరు లోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాల లో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "ఒష్ట్రవ వీఱతీతీశీతీ శీట +వర్‌బతీవ," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి



నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది. 1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్రరత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చుమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

# పార్లమెంటరీ డిప్లమసీ ప్రాముఖ్యత

పహల్గాం నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని.. ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు బృందాలు పలు దేశాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలో పార్లమెంటరీ దౌత్యం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం ముదావహం. రెండు దేశాల మధ్య వుండే చుట్టరికాన్ని దౌత్య సంబంధం అంటారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య నడిచే వ్యవహారం. ఈ వ్యవహారాన్ని నడపటానికి రాయబారులు, దౌత్య కార్యాలయాలు ఉంటాయి. ఇది ఒక ఎత్తైతే, రెండు దేశాల ప్రజల మధ్య సంబం ధాలను బలోపేతం చెయ్యటానికి అనధికార మార్గా లు చాలా ఉంటాయి. ఈ అనధికార మార్గాలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వుంటాయి. కానీ వీటి పరిధి విశాలంగా ఉంటుంది. ఈ మార్గాల్లో పార్లమెంటరీ దౌత్యం ముఖ్యమైనది. ఒక దేశ పార్లమెంటు నెరిపే దౌత్యంతో మరో దేశం సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇది ఇరు ప్రజలకు మధ్య వ్యవహారం. అందుకే పార్లమెంటరీ దౌత్యాన్ని ట్రాక్ 2 డిప్లమసి అంటారు. పార్లమెంటు సభ్యులకుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. దౌత్యవేత్తలు ఒక చట్రంలో పని చేస్తారు. పార్లమెంటరీ బృందాలు ఒప్పందాలు చెయ్య వు. ఒడంబడికలు కుదుర్చుకోవు. అవి చేసేదల్లా ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం కలగ చెయ్యటమే. దౌత్యవేత్తలు ఒక మాట అన్నారంటే అది ప్రభుత్వ విధానం అవుతుంది. పార్లమెంటు సభ్యులు చెప్పేది ప్రజల మనోభావన. దానిలో ఒక భావోద్వేగం వుంటుంది. దాన్ని ప్రభుత్వ విధాన ప్రకటనగా చూడరు. పైగా వారి భాష దౌత్య భాషకు భిన్నంగా వుంటుంది. అందుకే పార్లమెంటు సభ్యుల మాటలు వినే వారు బాగా కనెక్ట్ అవుతారు. పార్లమెంటరీ దౌత్యం లో మరో ముఖ్యమైన విషయం, స్వదేశంలో ప్రభు త్వానికి విపక్షాలకు అభిప్రాయ బేధాలున్నా, విదేశీ గడ్డ మీద అందరూ ఒకే మాట మీద నిలబడతారు. ఇది మన సంప్రదాయం. అందుకే పార్లమెంటు బృం దాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసినా, వారి మాట పార్టీ విధానంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుంది. ఇది మన పార్లమెంటరీ సంప్రదాయపు ఔన్నత్యం. విదేశాలతో సంబంధాలు పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. ఆ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకునే పార్లమెంటు సభ్యులు వారి దౌత్యాన్ని నెరుపుతారు. పార్లమెంటరీ దౌత్యానికి ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. ఎందుకంటే దౌత్య అధికారు లకు లేని స్వేచ్ఛ వీరికి ఉంటుంది. అందుకనే కొన్ని సందర్భాల్లో ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వానికి చెప్పటానికి వెనకాడే విషయాలను పార్లమెంటరీ దౌత్యం ద్వారా సాకారం అవుతుంది. పార్ల మెంటు బృందం ఒక దేశ పర్యటనకు బయల్దేరే ముందు ఆ బృందంలో సభ్యులు ఎవరు అనేది ఆయా పార్టీల నేతలు నిర్ణయిస్తారు. ప్రస్తుత సంద ర్భంలో ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వం పాటించ లేదు. ఇటువంటి సమయంలో రాజకీయ కోణం లేకపోతే బాగుండేది. దేశ ప్రయోజనం ముఖ్యమైన ప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని పోవాలి కదా. అలా చేయకపోవటం అనుచితం. దానిమీద వివాదం చెయ్యటానికి ఇది సరైన సమయం కాదు. పార్లమెంటరీ బృందం పర్యటనకు ఒక దేశం వెళ్లే ముందు చాలా కసరత్తు ఉంటుంది. అక్కడ చర్చల్లో ఏ అంశాలు ప్రస్తావనకు వస్తాయి? దానికి మన వారి స్పందన ఎలా వుండాలి? అవతలి వారితో మనం ఏ అంశాలను, ఏ మేరకు కదపాలి? అన్న విషయాల మీద విదేశాంగ శాఖ అధికారులు పార్లమెంటు సభ్యుల బృందానికి బ్రీఫింగ్ ఇస్తారు. సదరు బృందం పర్యటించే దేశానికి మనకు మధ్య వున్న సంబంధాల బలం, బలహీనత లాంటి అంశా లను అధికారులు వివరిస్తారు. ఆ అవగాహనతో పార్లమెంటు సభ్యులు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వ అధినేతలుగానీ, మంత్రులుగానీ, దౌత్య అధికారులుగానీ వ్యవహరించటానికి కొన్ని ప్రోటోకాల్స్ వుంటాయి. పార్లమెంటు సభ్యులు ఈ ప్రోటోకాల్ చట్రంలో వుండరు. వీరికుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. పార్లమెంటు సభ్యులకు అనేక వర్గాలతో మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. ఆ వర్గాల వారు పార్లమెంటు సభ్యులతో పాటుగా, ఆ దేశ మేధావులు, కవులు, కళాకారులు, విద్యా వేత్తలు, మీడియా సంస్థలు, అక్కడ స్థిరపడిన మన దేశపు సంతతి వారు.. వీరందరితో కలివిడిగా మాట్లాడే అవకాశం పార్లమెంటు బృందాలకు ఉంటుంది. అందుకే 'ఆపరేషన్ సిందూర్'ను ప్రపం చానికి చెప్పటానికి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కూడగట్టటానికి భారత ప్రభుత్వం పార్లమెంటరీ బందాలను పలు దేశాలకు పంపిస్తోంది. ఈ మధ్యకాలంలో దేశాల ప్రజల మధ్య ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం అవ్వటానికి పార్లమెంటు దౌత్యం ఒక ముఖ్యమైన ఛానల్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. పార్లమెంటు బృందాలు మరో దేశంలో పార్లమెంటు సభ్యులకు మన దేశం పట్ల సుహృద్భావ వాతావరణం కలిగిస్తాయి. అలాగే ఇతర దేశాల పార్లమెంటు బృందాలు కూడా మన దేశంలో పర్యటించినప్పుడు వారి దేశపు విధానాలకు అవగాహనా కల్పిస్తుంటాయి. ఇది పార్లమెంటరీ వ్యవస్థలో నిరంతరం జరిగే ప్రక్రియ. పార్లమెంటరీ దౌత్యాన్ని బలోపేతం చెయ్యటానికి మన దేశంలో పార్లమెంటరీ మైత్రీ సంఘాలు వున్నాయి. అవి రష్యా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, మంగోలియా, వియత్నాం, శ్రీలంక, యూరోపియన్ యూనియన్, లాటిన్ అమెరికా లాంటి ప్రాంతాలతో అనుసంధా నమై మైత్రీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. మరోవైపు బహు పాక్షిక పార్లమెంటు సంబం ధాలు నెరపటానికి కొన్ని అంతర్జాతీయ వేదికలు న్నాయి. అందులో ముఖ్యమైనవి కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ), మరొకటి ఇంటర్ పార్ల మెంటరీ యూనియన్ (ఐపీ యూ). ఈ వేదికలు నిర్వహించే సమావేశాలు ఒక ఎజెండా ప్రకా రం నడుస్తాయి. ఉదాహరణకు పర్యావరణ సమతుల్యం, ఆహార భద్రత, బాలల హక్కుల పరిరక్షణ, లాంటి అంశాలు. ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక ఎజెండా చట్రంలో ఇరుక్కొని వుండవు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేపట్టవలసి వచ్చిందీ ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు సభ్యు లు సరైన ప్రతినిధులు. ఉగ్రవాద ఘాతుకాలకు మనం బలి అవుతున్నాం కాబట్టి మన పోరాటం మనం చెయ్యాలి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఒప్పించాలి. మన పార్లమెంటు బృందాలు ఉగ్రవాదం మీద మన దేశం వైఖరిని వివరిస్తారు. ఈ వివరణ కేవలం విదేశీ పార్లమెంటు లకే కాక అక్కడ ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే పలుకుబడిగల వర్గాల వారికి కూడా వివరిస్తాయి. ఉగ్రవాదం జరిపే నరమేధానికి మన దేశం ఏ విధంగా నష్టపోయింది, ఏ విధంగా ఇప్పటివరకు సహనం వహించిందీ వివరిస్తారు. ఇవి ఇరు దేశాల ప్రజల మధ్య జరిగే సంప్రదింపులు. అవతలి వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం, సందేహా లను నివృత్తి చెయ్యటం, అమాయక ప్రజలు ఉగ్ర వాదానికి ఏవిధంగా బలి అవుతున్నారో వివరిం చటం ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఉగ్రవా దానికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటానికి ప్రపం చ మద్దతు కూడగట్టటానికి గట్టి ప్రయత్నం. 'ఆపరే షన్ సిందూర్' అనే సైనిక చర్య ద్వారా పాకిస్తాన్‌లో వున్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాము. కానీ ఉగ్రవాదం ధ్వంసం కాలేదు. అది ధ్వంసం కావా లంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అందు కోసం పాకిస్తాన్ మీద ఒత్తిడి తేవాలి. ఉగ్రవాదం ముప్పు ఎప్పుడు, ఎక్కడ కాలు మోపుతుందన్న విష యంలో ప్రపంచమంతా అప్రమత్తంగా ఉండవల సిన ఆవశ్యకతను, బాధను అనుభవించిన జాతిగా మనం వివరించాలి. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాకిస్తాన్ అదేపనిగా అణ్వస్త్రాల ప్రస్తావన తేవటం ఒక విఫల మైన రాజ్యం చేసే బాధ్యతారాహిత్య ప్రేలాపనగా ప్రపంచానికి మనం చూపెట్టాలి. ఉగ్రవాదాన్ని ప్రపంచం ఒకింత ఉదాసీనతతో చూసినా, అణ్వ స్త్రాల విషయం అలా కాదు. 1945లో హిరోషిమా, నాగసాకి నగరాల మీద అణుబాంబులు వేసినప్పటి నుంచి నేటి వరకు అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించాలన్న ఆలోచన ఎవరికీ రాలేదు, ఒక్క పాకిస్తాన్‌కి తప్ప. 1945 తరువాత ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కానీ ఏనాడూ అణు బాంబుల ప్రస్తావన తెరపైకి రాలేదు. అణ్వా యుధాలు ప్రయోగించితే మానవాళి మొత్తం న్యూక్లి యర్ నిర్యాణం ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి అస్థిరమైన రాజకీయ వ్యవస్థ చేతిలో అణ్వాయుధాలు ఎంత ప్రమాదమో, అ లాంటి ఆయుధాలను నిర్వీ ర్యం చేయవలసిన అవ సరం గురించి ప్రపంచానికి నొక్కి వొక్కాణించాలి.

## ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసిన

# మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.







**మునుగోడు,జూన్ 02( సూర్య ప్రతినిధి):** 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడు లోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్యే ఈ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు నియోజ కవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు, పోలీసులు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాబోయే కాలంలో మునుగోడును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ముఖ్య నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన శాసనసభ్యులు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు. మనకోసం మనం బ్రతకడం స్వార్థం, రాష్ట్రం కోసం దేశం కోసం సమాజం కోసం బ్రతకాలి. నా రాష్ట్రం నా దేశం అనే అభిప్రాయం ప్రతి మనిషిలో ఉండడం అవసరం అధికారంలో ఉండొచ్చు ఉండకపోవచ్చు కానీ మన రక్తంలో మన దేశం మన రాష్ట్రం అనే భావన ఉండాలి. మనమంతా ఒకటే మనమందరం ఐక్యమత్యం గా ఉన్నాం అని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పడానికి జెండా పండుగలు చేయాలి నేనొక్కడినే అనుకుంటే అభివృద్ధి జరగదు నాతోపాటు మీరందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది అందరం కలిసి పని చేసి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని సంకేతాన్ని ప్రజలకు పంపించాలి. నాయకుడు అనే వాడు గ్రామస్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని మానవత్వంతో ఆలోచించాలి. అప్పుడే ప్రజల మనసుల్లో ఉంటాడు. స్వార్థంతో ఆలోచించే వారు నాయకులు కాలేరు ఈ క్యాంపు కార్యాలయ వేదిక ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలనే సొంత ఖర్చుతో ఆధునికరించాము.. ఈ క్యాంపు కార్యాలయం నాది కాదు మీది. నియోజకవర్గ ప్రజలది ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక

**జూన్ 2నుంచి సెప్టెంబర్ 10వరకు వంద రోజుల ప్రణాళిక**

**తుర్కయంజాల్ చౌరస్తా నుండి మాసబ్ చెరువు బుద్ధ విగ్రహం వరకు ర్యాలీ**

**తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి**







**తుర్కయంజాల్ ,జూన్ 2, సూర్య:** మున్సిపాలిటీలో జూన్ 2 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు వంద రోజుల ప్రణాళికను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ లలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న 100 రోజుల కార్యక్రమంకి సంబంధించి తుర్కయంజాల్ చౌరస్తా నుండి మసాబ్ చెరువు బుద్ధ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు . 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో పారిశు ధ్యం,మంచినీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్ సిబ్బందికి హెల్త్ క్యాంప్ లు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించటం,ప్లాస్టిక్ నియంత్రణ,రెవిన్యూ రాబడి పెంచుకోవటం, వీధి కుక్కల నియంత్రణ, వనమహోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది.వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలన్నారు. పారిశు ధ్యం, మౌ లిక సదుపాయాల కల్పన, ఆర్థికాభివృద్ధి తడి, పొడి చెత్త వేరు చేయుటకు శ్రీకారం చుట్టాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా చెట్లు నాటుట, పరిసరాల పరిశు భ్రత బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయకుండా పబ్లిక్ టాయిలెట్స్ వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, డిఈ బిక్షపతి,ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్వో శ్రీనివాస్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినయ్,మున్సిపాలిటీ అధికారులు బాలరాజ్,బిల్ కలెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిర్మాణంలో మిస్ మేనేజ్మెంట్ చేస్తే ఊరుకోను

ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా పేద వాళ్లకు ఉపయోగపడే విధంగా ఖర్చు చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, జూన్02(సూర్య ప్రతినిధి)** మునుగోడు మండలంలోని చీకటిమామిడి, కొంపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేశారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ప్రజా ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లులు పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు జరగాలని అన్నారు... ఇందిరమ్మ ఇల్లుల మంజూరులో, నిర్మాణంలో అక్రమాలు జరిగితే చూస్తూ ఊరుకోనని అన్నారు... చీకటి మామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన 21 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు... అనంతరం కొంపెల్లి గ్రామంలో భూమి పూజ చేసి ఆ గ్రామ లబ్ధిదారులకు కూడా ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇంటి నిర్మాణ ప్లాను లబ్ధిదారులకు ఉన్న స్థలాల ఆధారంగా వారికి శాశ్వతంగా ఉపయోగపడే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో విజయ భాస్కర్, ఇన్చార్జి ఎమ్మార్వో నరేష్, ఎంపీ ఓ స్వరూప, గృహ నిర్మాణ శాఖ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు...

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్,కౌన్సిలర్ కోషిక ఐలయ్య



**తుర్కయంజాల్, సూర్య :** ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ కోషిక ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగుడలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు మంజూరు పత్రాలతో పాటు ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేసిన వారికి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ప్రజాపాలన అద్భుతంగా కొనసాగుతుందని, ప్రభుత్వ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో వేముల శంకర్, హనుమంతు గౌడ్, బిల్ కలెక్టర్ ప్రవీణ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జెండాను ఆవిష్కరిస్తున్న కొత్తకుర్మ సత్తయ్య**



**తుర్కయంజాల్ జూన్ 2, సూర్య:** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దిక్సూచిగా నిలుస్తుందని టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ భాగంగా తుర్కయంజాల్ రైతు సేవా సహకార బ్యాంకులో జాతీయ జెండాను సత్తయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.అమరుల ఆశయ సాధన కోసం మనమంతా తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములవుదాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి,డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి,సామ సంజీవరెడ్డి,యాదిగిరి, కృష్ణ రెడ్డి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, చెక్క లక్షమ్మ,శీలం లక్ష్మమ్మ,మేనేజర్ రాందాస్,సంఘ%శీ% సిబ్బంది ప్రభాకర్, సిరిబాబు,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మండల టాపర్ జునైరా మహావీష్ కు సైకిల్ బహుమతిగా అందించి సత్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి

చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన విద్యార్థి జునైరా మహావిష్

పదవ తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని



**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 02( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న జునైరా మహావిష్ ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది. మండల టాపర్ గా నిలిచిన జునైరా మహావిష్ ను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి సైకిల్ ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినా కూడా కష్టపడి చదువుకొని మండల టాపర్ గా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థినికి అండగా ఉంటానని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన జునైరా మహావిష్ తండ్రి ఖాజా అమానొద్దీన్ వృత్తిరీత్యా చిన్న కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అమానోద్దిన్ కు నలుగురు కుమార్తెలు.పెద్ద కూతురైన జునేరా మహావిష్ తల్లి మరణించడంతో తనకంటే చిన్నవారైన ముగ్గురు చెల్లెళ్ళకు తల్లిలేని లోటును తీర్చుకుంటూ,కష్టపడి చదువుకొని పదవ తరగతిలో 600/544 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది.మండల టాపర్ గా నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా సైకిల్ ని బహుమతి గా అందుకున్న విద్యార్థిని గ్రామస్తులు ,కుటుంబ సభ్యులు అభినందించారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు మరియు అమరవీరుల స్థూపం దగ్గర మరి కూడా చౌరస్తా వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు జై తెలంగాణ నినాదాలతో మర్రిగూడ మండలం కేంద్రం మారు మోగింది

## దరఖాస్తులు సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు..



**గుండాల,జూన్ 02( సూర్య ప్రతినిధి ):** యాదాద్రి భువనగిరి జిల్లా: భూభారతిపై తహసీల్దార్ ఎస్ హరికృష్ణ గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులలో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమర్పిస్తే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు గుండాల తహసీల్దార్ ఎస్ హరికృష్ణ గుండాల మండలంలో ఈ నెల 3 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎస్ హరికృష్ణ సూచించారు. షెడ్యూల్ వారిగా గ్రామాల్లో జరిగే సదస్సులలో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమర్పిస్తే పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 3న బ్రాహ్మణపల్లి, 4న పెద్ద పాడిశాల, 5న సీతారాంపురం ,6న బండ కొత్తపల్లి, 9న మరిపడిగా, 10న వెల్మజాల, 11న రామారం,12న వస్తా కొండూరు,13న అనంతారం, 16న తురకల షాపురం, 17న గంగాపురం,18న గుండాల గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు...పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన నాయకులు





**గుండాల, జూన్ 02( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం గుండాల మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపీడీవో దేవేందర్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్ హరికృష్ణ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ హేమవతి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పింగిళి విజయ భాస్కర్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు వివిధ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నీలిమ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడ నాగయ్య ,మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మాజీ మచ్చ వివాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జక్కిరెడ్డి మదన్మోహన్ రెడ్డి, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ దోర్నం రమేష్, నవీన్ రెడ్డి,యామగాని బాలయ్య బూత్ అధ్యక్షుడు ,ముత్యం సోమయ్య,ఎర్రగుళ్ల నరసింహులు,యమగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం





**భువనగిరి, జూన్ 02( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా: భువనగిరిపట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో సోమవారం రోజు డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మంచి వైద్యం అందించాలని, అత్యాదునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి వైద్య సేవలను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ పెద్ది సంతోష్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ తో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తామని దీన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం డా.పెద్ది సంతోష్ ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టిమంజుల వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ భాష బోయిన రాజేష్, డాక్టర్ సిహెచ్ జగన్మోహన్ రావు, డాక్టర్ వి.రాజలింగం,కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, ఆసుపత్రి ఎం డి. పెద్ది మురళి,డైరెక్టర్ పెద్ది.సుకేష్,పసుపునూరి నాగభూషణం, పసుపు నూరి మనోహర్, గడ్డం సోము చంద్, డా. మానవ్, డాక్టర్ మోహన్, డాక్టర్ లింగా కిరణ్, డాక్టర్ విజయ్ శర్మ, డాక్టర్ కరణ్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ సంధ్యా మేడం,సుదర్శన్ రెడ్డి, మంచాల రిషికేష్ నూనె వెంకటేష్, అశోక్, భాస్కర్, మందడి ఉపేందర్ రెడ్డి, పలువురు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లపై ప్రమాదకరంగా వున్న గుంతలను వెంటనే పూడ్చాలి

రోడ్డు భద్రత ముఖ్యం, అన్ని రోడ్లు మోటారబుల్ కండిషన్స్ లో ఉండాలి

గ్రామపంచాయతీ, అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల లొకేషన్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలి

పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, జూన్ 02(సూర్య ప్రతినిధి):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాల శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న రోడ్ల పనులపై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ప్రస్తుతం జరుగుతున్న పనుల అభివృద్ధి, మంజూరైన పనులు ఏ దశలో ఉన్నాయి, రోడ్డు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయా లేదా.? పనులు చేపడుతున్న ఏజెన్సీలు సకాలంలో పూర్తి చేస్తున్నారా లేదా? పంచాయతీరాజ్ నుండి రోడ్లు మరియు భవనాల శాఖకు బదిలీ అయిన రోడ్ల వివరాలు... 3.75 మీటర్ల వెడల్పు ఉన్న 43 పంచాయతీరాజ్ రోడ్లను 5.5 మీటర్లుగా మార్చిన తరువాత వాటి స్టేటస్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాలు, రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న భవనాల స్టేటస్ లాంటి మరికొన్ని విషయాలు ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు ప్రస్తుతం మనుగడలో ఉన్న పనులను వీలైనంత తొందరగా పూర్తి చేసేలా ఏజెన్సీ లతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు... మంజూరై టెండర్ ప్రక్రియ లో ఉన్న పనులకు వెంటనే ఏజెన్సీలను సెలెక్ట్ చేసి పనులు మొదలు పెట్టాలన్నారు.. తక్షణమే చేయాల్సిన పనులకు సంబంధించి రోడ్లపై ఏర్పడిన గుంతలు చాలా ప్రమాదకరంగా మారాయని వెంటనే వాటిని పూడ్చి ప్రతి రోడ్డు మోట్రబుల్ కండిషన్స్ లో ఉండేలా చూసుకోవాలన్నారు ... రోడ్డుకు ఇరువైపులా జంగల్ క్లియరెన్స్ కు సంబంధించి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి నిధులు మంజూరు చేయిస్తానని ఆ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు... నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు పనులకు సంబంధించి పనులవారీగా సమీక్ష చేసి వాటి స్టేటస్ ని తెలుసుకున్నారు ఈ సమీక్ష సమావేశంలో రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# రైతులు బాగుంటే సమాజం బాగుంటుంది





వ్యవసాయం బాగుండాలంటే మొదట నీరు ఉండాలి

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్న గూడానికి నీటిని తీసుకొస్తున్నాం

మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు రెండు పంటలు పండేలా సాగునీరు అందించడమే ప్రధాన ధ్యేయం

నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయండి

ప్రతిచోట తనిఖీలు నిర్వహించండి, నకిలీ విత్తనాల విషయంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా ఉండొద్దు

విత్తన సంచుల పంపిణీ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, జూన్ 02( సూర్య ప్రతినిధి ):** మునుగోడు లోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, రైతులకు నాణ్యమైన విత్తన చిరు సంచులను అందజేసారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని రైతుకు ఎంత చేసిన తక్కువేనని అభిప్రాయపడ్డారు.. రైతుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మునుగోడు నియోజకవర్గంలోని శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే విషయంలో తాను చొరవ తీసుకుని 1800 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని అన్నారు... అటు శివన్న గూడెం రిజర్వాయర్ నుండి ఇటు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ నుండి మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు రెండు పంటలు పండించే విధంగా నీరందించటమే ప్రధాన ధ్యేయమన్నారు... నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు పంపిణీ చేసే వాళ్ళని సహించబోమన్నారు.. వాళ్ళ లైసెన్సులు రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు... నకిలీ విత్తనాల విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అసలు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు... ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని%ఎ% ఉచితంగా నాణ్యమైన విత్తన సంచులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి లతో పాటు మునుగోడు వ్యవసాయ శాఖ ఏడిఏ వేణుగోపాల్, మానిటరింగ్ అధికారి డాక్టర్ లక్ష్మీ పూజ, మునుగోడు వ్యవసాయ అధికారి పద్మజ లతో పాటు రైతులు పాల్గొన్నారు...

# డ్రైవింగ్ స్కూల్స్ దందా

నల్గొండ

కారు అంటే ప్రతి ఒక్కరికి నడపాలని ఉంటుంది. అందుకే ఉద్యోగులు, యువత, గృహిణులు డ్రైవింగ్ నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. దీన్ని అదునుగా చూసుకొని నల్లగొండ జిల్లాలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు రెచ్చిపోతున్నాయి. ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారు. డ్రైవింగ్ నేర్పిస్తే రూ.4 వేలు నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. లైసెన్స్ ఇప్పిస్తామని చెప్పి అదనంగా మరో రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవంగా చెప్పాలంటే లైసెన్స్ ఇచ్చే అధికారం శిక్షణ కేంద్రాలకు లేదు. ఆర్టీఏ కార్యాలయంలో పెట్టే పరీక్షలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు తామే ఇప్పిస్తామంటూ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో ఉన్న అన్ని డ్రైవింగ్ స్కూళ్లలో ఇదే తంతు జరుగుతుంది.డ్రైవింగ్ స్కూళ్లలో చేరేవారికి 20 రోజు లు వివిధ రకాల అంశాల్లో శిక్షణ ఇవ్వాలి. మొదట సి మ్యులేటర్ నేర్పించడంతో పాటు తరగతిలో పాఠాలు బోధించాలి. చివరి దశలో మాత్రమే వాహనంలో కూర్చోబెట్టి ప్రాక్టికల్ శిక్షణ ఇస్తారు. కానీ జిల్లాలో చాలా శిక్షణ కేంద్రాల్లో ఇవేమీ పాటించట్లేదు. వారం నుంచి 10 రోజుల పాటు రహదారులపై స్టీరింగ్ అప్పగించి తిప్పుతున్నారు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ మందికి నేర్పిస్తున్నారు.ఆర్టీఏ కార్యాలయంలో ఎలాంటి పరీక్ష పెట్టకుండా డబ్బులకు ఆశపడి లైసెన్సు ఇప్పిస్తున్నారు. శిక్షణ ఇచ్చే ముందు రవాణా శాఖ అనుమతి కలిగిన రిజిస్టర్డు నంబరు వాహనాన్ని వినియోగించాలి. కానీ చాలా చోట్ల ఫిట్నెస్ లేని వాటిని రోడ్డెక్కిస్తున్నారు. నంబరు ప్లేట్ లేనివి, కాలపరిమితి తీరిన వాటిపై శిక్షణ ఇస్తున్నారు. ఒకే వాహనానికి అనుమతి ఉంటే రెండు, మూడు కార్లకు బోర్డులు పెట్టి శిక్షణ ఇస్తున్నారు.కరోనా తర్వాత ప్రైవేట్ వాహనాల వినియోగం అధికమైంది. కార్ల అమ్మకాలు భారీగా పెరిగా యి. ఇటీవలె కాలంలో ఆడా, మగ తేడా లేకుండా డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని శిక్షణ కేంద్రాల నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.పూర్తి స్థాయిలో నడవడం నేర్పకుం డానే, భద్రతా సూచికలపై అవగాహన కల్పించకుండానే లైసెన్సు ఇప్పిస్తున్నారు. వాహనాన్ని ఎలా నడపాలని మాత్రమే చెబుతూ రహదారి నిబంధనలపై పూర్తి స్థాయిలో చెప్పట్లేదు. ఈ కారణంగా ఇటీవల కాలంలో రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయి.అనుమతి పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ ఎలా ఇస్తున్నారు. డ్రైవింగ్కు వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు నిఘా పెట్టాలి. జిల్లాలో ఎక్కడా ఇలాంటి తనిఖీలు జరగడం లేదు. దీంతో శిక్షణ ఇస్తున్నవారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. శిక్షణ కేంద్రాలను ఆన్లైన్ చేయకపోవడం నియంత్రనణ చేయడం లేదు.కొన్ని డ్రైవింగ్ స్కూళ్లలో అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ, వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టాలి.డ్రైవింగ్ నేర్పిస్తున్న వాహనం ఎన్ని కిలోమీటర్లు తిరిగిందో పరిశీలించడం లేదు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. కొన్ని స్కూళ్లకు అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరముంది.


## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలు విడుదల.. ఓబీసీ ఆలిండియా134 ర్యాంక్‌గా పోతల అభినయ్ నిలిచారు



జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో ( జేఈఈ అడ్వాన్స్డ్ రిజల్ట్ ఫలితాల్లో) ఐఐటీ వనపర్తి చెందిన విద్యార్థి సత్తాచాటారు. దేశంలో కేటగిరీ ల వారి ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థి 850 వ ర్యాంకు సాధించారు ఓబీసీ కేటగిరిలో 134వ ర్యాంకు లో పోతుల అభినయ్ నిలిచారు

వనపర్తి సూర్య ప్రతినిధి... జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో ఐఐటీ వనపర్తి చెందిన విద్యార్థి సత్తాచాటారు. ఆల్ ఇండియా 850 ర్యాంకు సాధించారు కేటగిరీల వారి ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థి ఓబీసీ కేటగిరి లో 134వ గా నిలిచారు. దేశంలోని ప్రతిష్మాత్మక విద్యాసంస్థలైన ఐఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీకి మే 18న నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షలు సోమవారం విడుదలయ్యాయి. మొత్తం 360 మార్కులకు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లల్లో నిర్వహించిన ఈ పరీక్ష ఫలితాలను ఐఐటీ విడుదల చేసింది. 134వ ర్యాంకు లో నిలిచిన విద్యార్థి వనపర్తి జిల్లా కేంద్రంలోని జ్ఞాన జ్యోతి అకాడమీలో చదువుకున్న అభినవ్ ఆల్ ఇండియాలో 134వ ర్యాంకు సాధించినందుకు తను ఇంతటి విజయానికి పునాది వేసిన జ్ఞాన జ్యోతి అకాడమీ ఓమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శైలజ వెంకటేశ్వర్లకు పోతుల అభినయ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు జేఈఈ మెయిన్స్ కాకుండా భవిష్యత్తులో ఐఏఎస్ సాధించాలని కోరిక అని అన్నారు ....

# ఐఐటీలో హైదరాబాద్ జోన్ టాప్



**హైదరాబాద్ :** దేశంలోని 23 ఐఐటీల్లో బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్), ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలు సోమవారం (జూన్ 2) విడుదలైన సంగతి తెలిసిందే. మే 18న ఈ పరీక్ష నిర్వహించగా.. ఈ రోజు ఉదయం ఫలితాలను ఐఐటీ కాన్పూర్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా మొత్తం 1.80 లక్షల మంది పరీక్ష జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష రాసినట్లు సమాచారం. మొత్తం 360 మార్కులకు ఈ పరీక్ష నిర్వహించారు. తాజా ఫలితాల్లో ఐఐటీ ఢిల్లీ జోన్ విద్యార్థి రజిత్ గుప్తా.. 332 మార్కులతో ఆలిండియా టాప్ ర్యాంకు సాధించాడు. ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్ విద్యార్థి దేవదత్ మాజీ.. ఆలిండియా మహిళా టాపర్‌గా నిలిచారు. ఇద్దరు ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు కూడా టాపర్లుగా నిలిచారు. ఈడబ్ల్యూఎస్ ఆలిండియా టాపర్‌గా వంగాల అజయ్‌రెడ్డి, ఓబీసీ ఎన్‌సీఎల్ ఆలిండియా టాపర్‌గా డీ జ్ఞాన రుత్విక్ సాయి నిలిచారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థి అర్నవ్ సింగ్ ఆలిండియా 9వ ర్యాంకు, వడ్లమూడి లోకేష్ ఆలిండియా 10వ ర్యాంకు, అనిరుద్‌రెడ్డి ఆలిండియా 20వ ర్యాంకు, కేరసజ్ఞ హైదరాబాద్ ఆలిండియా 78వ ర్యాంకును సొంతం చేసుకున్నారు.జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షకు దేశ వ్యాప్తంగా 1.87లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1. 80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.వీరిలో 54,378 మంది క్వాలిఫై అయ్యారు. అర్హత సాధించిన వారిలో అబ్బాయిలు అధికంగా ఉన్నారు. 44వేల మంది అబ్బాయిలు క్వాలిఫై అయితే, అమ్మాయిలు కేవలం 9,404 మంది మాత్రమే అర్హత సాధించారు. తాజా ఫలితాల్లో హైదరాబాద్ జోన్ నుంచి అధికంగా 12,946 మంది విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ పరిధిలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలున్నాయి. మొత్తం 7 జోన్లు ఉండగా.. ఇందులో కేవలం హైదరాబాద్ జోన్ నుంచే టాప్ 500లో అత్యధికులు టాపర్లుగా నిలిచారు. టాప్ 10లో ఇద్దరు, టాప్ 100లో 23 మంది, టాప్ 200లో 57 మంది,టాప్ 300లో 78 మంది, టాప్ 400లో 116, టాప్ 500లో 136 ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థులే ఉండటం విశేషం. కాగా ఈ ఏడాది మొత్తం 23 ఐఐటీల్లో దాదాపు 17వేలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి

7 జోన్లలో క్వాలిఫై అయినవారి సంఖ్య ఇదే..
ఐఐటీ హైదరాబాద్..12,946 మంది
ఐఐటీ ఢిల్లీ..11,370 మంది
ఐఐటీ బాంబే.. 11,226 మంది
ఐఐటీ రూర్కీ.. 5,454 మంది
ఐఐటీ ఖరగ్‌పూర్.. 5,353 మంది
ఐఐటీ కాన్పూర్.. 5,295 మంది
ఐఐటీ గుహావాటి.. 2,743 మంది

# తెలంగాణా విద్యార్థి అమరుల స్వప్నాన్ని నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ



**మంథని :** తెలంగాణా విద్యార్థి అమరుల స్వప్నాన్ని నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని లోని పోలీస్ స్టేషన్ దగ్గరలో గల కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు ఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజు అన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటా లతో సాధించిన విజయమన్నారు. స్వేచ్ఛ,సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజల కలలను నిజం చేస్తూ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కి తెలంగాణా ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.స్వరాష్ట్ర సాధనలో సబ్బండ వర్గాలు, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పుష్కర కాలంలో అడుగులు వేస్తున్న క్రమంలో అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్యారూపం దాలుస్తున్నాయని అన్నారు ఉద్యమ కారులు కళలు కన్న తెలంగాణ కోసం,ఉద్యమ కారుల ఆశయ సాధనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీ తప్పకుండ ముందుకు వెళ్తుంది అన్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో సీమాంధ్ర పాలకుల కుట్రలను తిప్పి కొట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణా బిల్ పాస్ చేసి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో తన వంతు పాత్ర పోషించిన అప్పటి శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి,తెలంగాణా వాది,ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశిభూషణ్ కాచే, ఏ.ఎం.సి చైర్మన్ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కూడుదుల వెంకన్న, ఊదరి శంకర్, మాజీ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, వీకే రవి, బజ్జూరి సమ్మయ్య, హనుమంతు, కూర లింగయ్య, కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్య, కొప్పుల భూమయ్య, రామ్ రెడ్డి, పరుషవేన మోహన్, అక్కపాక సదయ్య, సందీప్ మాజీ సర్పంచులు ఎరుకల మధు, స్వామి, బి శ్రీనివాస్, మేడ రాజయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్, క్రాంతి కుమార్, పెండ్రు విజయ్, రోడ్డ రాజేశ్వర్ రావు, కొత్తం శ్రీనివాస్, ఊట్ల అనిల్, భూగొండ రవి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన, మహిళా నాయకురాలు హుస్సేన్ బి, మిరియాల విజయ, సుగుణ, తెలంగాణ ఉద్యమ నాయకులు గోగుల రాజిరెడ్డి, దిగంబర్ బెజ్జంకి, సాదుల శ్రీనివాస్, ఆరేంధ రాజిరెడ్డి, మిర్యాల రామ్ రెడ్డి, తోకల మల్లేష్, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నాయకురాలు మరియు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం!ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం ;** క్రీడలు ఆడడం వల్ల శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ- వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని,ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు.

చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్బోధ చేశారు.ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మేఘన, సానియా మిర్జా,నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు.కరాటేలో సుధీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా పేరుతో,మా తల్లిదండ్రులు వద్దిరాజు న రాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరా బాద్, వరంగల్,ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు, ప్రోత్సహిం చారు, పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్, సినీ హీరో రణధీర్,సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## 5 లక్షల కోట్లు కోసమే రచ్చ

**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ హాట్ టాఫిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఆమె తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయటం, ఆ తర్వాత జాగృతి ఆఫీసును ఓపెన్ చేయటం, బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి కేసీఆర్‌కు రెండు కళ్లలాంటివని వ్యాఖ్యానించటం చర్చనీయాంశంగా మారింది. కవిత కొత్త పార్టీ పెడుతున్నారనే ఊహాగానాలు వినిపించాయి. ఈ నేపథ్యంలో కవిత ఎపిసోడ్‌పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. డబ్బుల కోసమే కవిత గొడవ అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## 11న విచారణకు వస్తా

**హైదరాబాద్ :** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమిషన్ బ్యారేజ్ డిజైన్, నిర్మాణం, క్వాలిటీపై దర్యాప్తు చేసింది. పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులను విచారించింది. వీరంతా సీఎం సమక్షంలోనే నిర్ణయాలు జరిగాయని తెలపడంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారు.అధికారులు.. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్‌రావుకు కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. వీరితో పాటు గతంలో కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్‌కు కూడా సమన్లు ఇచ్చింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్‌రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరుకావాలని నోటీసులలో వెల్లడించింది.అయితే, జూన్ ఐదో తేదీకి బదులు 11న విచారణకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని మార్చింది. దీంతో కేసీఆర్ ఈనెల 11న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరుకానున్నారు.కాగా కేసీఆర్‌కు నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ నేతలు ఫైర్ అవుతున్నారు. కక్షపూరిత చర్యల్లో భాగంగానే కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటూ పేర్కొంటున్నారు.

## విజయవంతంగా నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహనా కార్యక్రమాలు

**ఖమ్మం :** ఖమ్మం పోలీస్ పెరెడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతియ జెండాను ఎగరవేసి పోలీసులు ఏర్పాటు చేసిన వాహనంలో తిరుగుతూ అందరికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షాలు తెలియచేశారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ భూమి అనేది ప్రజల స్థిరాస్థి గత ప్రభుత్వ హయాంలో చేపట్టినధరణి చట్టంలో జరిగిన అక్రమాల కారణంగా సామన్యులు, మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురయ్యారు. భూ వివిదాలకు తావులేకుండా, భూ యాజమాన్య హక్కులు పూర్తిగా పరిరక్షించడానికి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 14, 2025న ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాలలో నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతిపై అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని, మొదటి విడతగా ఖమ్మం జిల్లాలలోని నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలాల్లో రెవిన్యూ సదస్సులు చేపట్టి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించాం. మన ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో రైతుల నుండి 3 వేల 224 దరఖాస్తులను స్వీకరించి, ప్రత్యేక టీముల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి. అర్హత కలిగిన దరఖాస్తుదారులందని సమస్యలు పరిష్కరించామని అన్నారు. అంతకుముందు ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద అమర వీరులకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఆర్.జి 1 ఏరియాలో ఘనంగా "తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు"

**గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో ఉదయం జియం ఆఫీసు నందు ముఖ్య అతిథి ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకలను ప్రాంరంభించడం జరిగినది. అనంతరం ముఖ్య అతిథులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తెలంగాణ తల్లి చిత్రపటమునకు, ప్రొఫెసర్ స్వర్గీయ శ్రీ జయ శంకర్ సార్ మరియు అమర వీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతాలపనతో వేడుకలను ప్రారంభించడము జరిగింది. అనంతరం వందలాది కళాకారులు ఆధికారులు, ఉద్యోగులతో జిఎం కార్యాలయం వద్ద పచ్చా జెండా ఊపి "తెలంగాణ రన్" ప్రారంభించడం జరిగినది. ఇట్టి "తెలంగాణ రన్" జిఎం కార్యాలయం నుండి చౌరస్తా, చౌరస్తా నుండి జియం ఆఫీసు వరకు ఘనంగా నిర్వహించటం జరిగింది. జిఎం కార్యాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం మరియు అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి "తెలంగాణ రన్" జియం ఆఫీసు నుండి చౌరస్తా వరకు సాగగా ఇందులో వివిధ సాంస్కృతిక కళాకారులు ఒగ్గు డోలు విన్యాసాలు, నృత్య కళకారులు, భవాని పోతురాజుల వేషాలు, మహిళల డప్పు చప్పుళ్ళు, బోనాలు, కోలాటం, బతుకమ్మలు, డిజే సౌండ్ సిస్టంతో నృత్యాలు చేస్తూ వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి సమ్మర్ కోచింగ్ విద్యార్థులు, అధికారులు, యూనియన్ నాయకులు, సింగరేణి సేవా సమితి సభ్యులచే వివిధ సాంప్రదాయ ప్రదాన వేడుకలు ఆకట్టుకొన్నాయి. అనంతరం చౌరస్తాలో మానవ హారంగా నిలబడి కళకారుల నృత్యా విన్యాసాలతో హోరెత్తించారు. అనంతరం జియం ఆఫీసు వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి జియం మరియు అధికారులు యూనియన్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పోరాట ఫలితం ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రం అని ఇది అమరవీరుల త్యాగ ఫలితమని బంగారు తెలంగాణ సాధనలో మన వంతు కర్తవ్యంగా నిర్దేశించిన లక్ష్యాల ఉత్పత్తి సాధించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం అని తెలిపారు. ఈ తెలంగాణను మన వంతు అగ్రభాగాన నిలుపుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఇట్టి వేడుకలలో అధిక సంఖ్యలో ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిథులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు పట్టణ ప్రాంత పురజనులందరూ పాల్గొని విజయ వంతం చేయటం జరిగింది. సాయంత్రం జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం పలు సాంస్కృతిక కార్యాక్రమాలు, జబర్దస్త్ కళాకారులచే ఘనంగా కార్యక్రమం మరియు వివిధ రకాల రుచికరమైన వంటకాల స్టాళ్ళను ఏర్పాటు చేయటం జరిగిందని జీఎం తెలిపారు.ఈ కార్యక్రమములో జియం క్వాలిటీ బైద్య, ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కే.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు,సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, కర్ణ, జితేందర్ సింగ్, వరప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హనుమంతరావు, వీరారెడ్డి గనుల ఫిట్ సెక్రటరిలు, సంక్షేమ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

**పాలకుర్తి :** పాలకుర్తిలో నూతన తెలంగాణ తల్లి రెండో విగ్రహాన్ని వరంగల్ ఇన్చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు ఒక అద్భుత కార్యక్రమం. తెలంగాణ ప్రజ లందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అఫీషియల్‌గా డిక్లరేషన్ చేయలేని దుస్థితిలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. సోనియా గాంధీ దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చా క అన్ని రంగాల్లో ముందుకు వెళుతుంది. తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస పార్టీ. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఇం దిరమ్మ ప్రభుత్వంలో పేదవారికి కన్నీటిని తుడిచే ప్రభుత్వం. అది తట్టుకోలేక... ఆవాకులు చవాకులు పేలుతున్నారు. చచ్చిన పాముల పదేపదే చంపే ఉద్దేశం నాకు లేదు.. ఒకసారి కర్రు కాల్చి వాత పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పూర్తి మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించాలి. మొదట విడుతగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం. పాలకుర్తిలో 3000 ఇండ్లు ఇస్తున్నాం.



# హేటర్స్‌కి అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన ధనుష్


## మీరు ఎంత నెగెటివ్ అయిన చేసుకోండి

కోలీవుడ్ హీరో ధనుష్ ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ స్టేటస్ చేరుకున్నారు. కెరీర్‌లో ఎన్నో ఒడి దుడుకులూ ఆయన ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల కుబేర అనే చిత్రం తెరకెక్కించగా, ఇందులో నాగార్జున, రష్మిక కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీని జూన్ 20న రిలీజ్ కానున్న నేపథ్యంలో చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనుష్ మాట్లాడిన మాటలు, కొందరికి ఇచ్చిన కౌంటర్లు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అలానే శేఖర్ కమ్ముల ఇచ్చిన స్పీచ్, నాగార్జున మాటలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో ధనుష్ తన రాబోయే సినిమాలపై వస్తోన్న నెగిటివ్ ప్రచారాన్ని గట్టిగానే ఖండించారు. కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తన రాబోయే సినిమాలల గురించి నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు. ఎవరెన్ని చేసినా తనను ఏం చేయలేరని.. తన అభిమానులు తనపై వచ్చిన నెగిటివ్ ప్రచారాన్ని హ్యాండిల్ చేయగలరంటూ ధనుష్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన సినిమా విడుదలకు నెల రోజులు ఉండగానే నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని, అయిన ఏం చేయలేరని ధనుష్ అన్నారు. మీరు నాపై ఎంత నెగెటివ్ ప్రచారం చేసిన నా సినిమా విడుదల ఆపలేరు. నా అభిమానులు నాతోనే ఉంటున్నారు. నా గురించి నెగిటివ్ ప్రచారాన్ని చేసేవారు దయచేసి పక్కకు వెళ్లి ఆడుకోండి.మాకు ఇలాంటి సర్కస్ లు వద్దు. ఇక్కడ నా అభిమానులు మాత్రమే కాదు.. నా సహచరులు కూడా ఉన్నారు. వారందరు కూడా 23 ఏళ్లుగా నాతోనే ఉన్నారు. నా గురించి నెగిటివ్ రూమర్స్ ప్రచారం చేసి నన్ను అడ్డుకుంటామని మీరు అనుకుంటే దానికి మించిన మూర?త్వం ఇంకొకటి ఉండదు. గతంలో నేను చాలా ఇబ్బందులు పడి ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను. ఈ సినిమా తప్పక సూపర్ హిట్ అవుతుందని ధనుష్ అన్నారు. కుబేర చిత్రంపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది. భారీ అంచనాల మధ్య రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. అమిగోస్ క్రియేషన్స్, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



# ‘బేబి’ డైరెక్టర్ సినిమాలో కిరణ్ అబ్బవరం

‘బేబి’ దర్శకుడు సాయి రాజేశ్.. మరో ప్రేమకథతో వచ్చేందుకు రెడీ అయ్యాడు. కాకపోతే ఈసారి స్టోరీ అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరించాడు. కిరణ్ అబ్బవరం, గౌరీ ప్రియ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ‘చెన్నై లవ్ స్టోరీ’ అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు తాజాగా గ్లింప్స్ రిలీజ్ చేశారు. దాదాపు రెండు నిమిషాలున్న వీడియోతో స్టోరీ ఏంటనేది చూచాయిగా చెప్పేశారు. హీరోయిన్ తొలి ప్రేమ ఎంత గొప్పదో చెబుతుంది. హీరోకి మాత్రం తొలిప్రేమపై నమ్మకం ఉండదు. తొలిప్రేమ అంత తోపేం కాదు అనే టైప్. అలాంటి వీళ్లిద్దరూ ప్రేమలో ఎలా పడ్డారు? ఈ మజిలీలో ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నారు? అనేదే స్టోరీలా అనిపిస్తుంది. రెగ్యులర్‌గా హైదరాబాద్‌లో కాకుండా ఈసారి స్టోరీ సెటప్ అంతా చెన్నైలో ఉండనుంది. అంటే ‘ప్రేమలు’ అనే మలయాళ సినిమాలో హైదరాబాద్‌ని చూపించినట్లు.. ‘చెన్నై లవ్ స్టోరీ’లో చెన్నైని చూపించబోతున్నారు. గ్లింప్స్‌లో మెరీనా బీచ్, లైట్ హౌస్ చూపించారు. ఇకపోతే ఈ చిత్రానికి ఎస్కేఎన్, సాయి రాజేశ్ నిర్మాతలు కాగా.. రవి నంబూరి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. మణిశర్మ సంగీతమందిస్తున్నారు. త్వరలో రిలీజ్ వివరాలు ప్రకటించనున్నారు.



# అప్పుడేమో డిజాస్టర్.. ఇప్పుడేమో రికార్డులు తిరగరాస్తోంది!

‘ఖలేజా’ సినిమాతో నిండా మునిగాడు నిర్మాత సింగనమల రమేశ్. కొమురం పులి, ఖలేజా సినిమాలతో ఏకంగా రూ.100 కోట్లు నష్టపోయానని ఆ మధ్య తన బాధను వ్యక్తం చేశాడు. మహేశ్‌బాబు హీరోగా నటించిన ఖలేజా సినిమా షూటింగ్ జాప్యం ఒక కారణమైతే ప్రేక్షకులు దాన్ని డిజాస్టర్‌గా మల్చడం మరో కారణం. కానీ ఆ సినిమా ఇప్పుడు అద్భుతాలు సృష్టిస్తుండటం విశేషం! 2010లో త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఖలేజా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. కానీ తర్వాత టీవీల్లో మాత్రం జనాలు బాగానే చూసేవారు. అసలే కొంతకాలంగా రీరిలీజ్ ట్రెండ్ నడుస్తోంది. బిజినెస్‌మ్యాన్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, పోకిరి, ఒక్కడు.. ఇలా మహేశ్ సినిమాలే చాలావరకు రీరిలీజ్ అయ్యాయి. తాజాగా మహేశ్ తండ్రి, సూపర్‌స్టార్ కృష్ణ జయంతిని పురస్కరించుకుని ఖలేజాను 4కె వర్షన్‌లో రీరిలీజ్ చేశారు. ఇంకేముంది, మరోసారి జనం థియేటర్లకు క్యూ కట్టారు. కొత్త సినిమాలను సైతం పక్కకు నెట్టి ఖలేజా సినిమాను వీక్షిస్తున్నారు. కేవలం మూడు రోజుల్లోనే ఈ మూవీ రూ.11.83 కోట్లు రాబట్టినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. రీరిలీజ్‌లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తెలుగు చిత్రంగా ఖలేజా నిలిచింది. ఇది చూసిన అభిమానులు.. ఈ రికార్డులన్నీ కేవలం నీ వల్లే అవుతాయి సామి అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# అనుష్క ‘ఘాటి’ రిలీజ్ ఎప్పుడంటే?

టాలీవుడ్ టాప్ హీరోయిన్ అనుష్క శెట్టి  వెండితెరపై కనిపించి రెండేళ్లవుతోంది. ఈసారి ఆమె పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుంది. ఘాటి చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఏప్రిల్ 18న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పలు కారణాల వల్ల సినిమా విడుదల ఆలస్యమైంది. దీంతో తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. జూలై 11న ప్రపంచవ్యాప్తంగా ఘాటి చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారిక పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో అనుష్క, విక్రమ్ ప్రభు నదిలో సంచులు మోసుకుంటూ వెళుతున్నారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ కృష్ణారెడ్డి, రాజీవ్ రెడ్డి నిర్మిస్తున్నారు. నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నాడు. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం , హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది. ‘వేదం’తర్వాత అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ కలిసిన చేస్తున్న రెండో చిత్రమిది. అనుష్క,  క్రియేషన్స్‌తో నాలుగోసారి కలిసి వర్క్ చేయడం మరో విశేషం. అనుష్క ఈ సినిమాతో పాటు మలయాళంలో కథనార్: ద వైల్డ్ సోర్సరర్ చేస్తోంది. ఇవి కాకుండా మరో నాలుగైదు సినిమాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ అవేవీ బయటకు చెప్పకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచుతోంది.

# అందాల నిధి.. ఆశలన్నీ ఆ సినిమా పైనే..

చాలా కాలం తర్వాత అడియన్స్ ముందుకు రానుంది హీరోయిన్ నిధి అగర్వాల్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆశలన్నీ ఆ సినిమా పైనే ఉన్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ఈ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. తెలుగు సినీప్రియులకు నిధి అగర్వాల్ ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నిధి అగర్వాల్.. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. ఇప్పటివరకు ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయిన సంగతి తెలిసిందే. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో అంతగా ఆఫర్స్ రాలేదు. కానీ తమిళంలో మాత్రం వరుస అవకాశాలు అందుకుంది. ఇప్పుడు తెలుగులో ఈ అమ్మడు నటిస్తోన్న లేటేస్ట్ మూవీ హరి హర వీరమల్లు. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రానుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాపైనే నిధి ఆశలు పెట్టుకుంది. ఇప్పటివరకు వరుస డిజాస్టర్స్ అందుకున్న నిధి.. ఇప్పుడు భారీ హిట్టు కోసం వెయిట్ చేస్తుంది. ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమాపై భారీ హైప్ నెలకొంది. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది నిధి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. అలాగే ఇటీవల తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న రూమర్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యింది. సినిమాల్లో నటించే హీరోయిన్స్ గురించి చాలా రూమర్స్ వస్తాయని.. ముఖ్యంగా పర్సనల్ లైఫ్ మీదనే ఎక్కువగా ఫోకస్ చేస్తుంటారని.. ఏది అనిపిస్తే దాన్ని బయటకు అనేస్తారని.. ఇదంచా చాలా కామన్ అని అన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.